క్లుప్తంగా

'విజ్ఞాన్'లో బీటెక్ తరగతులు ప్రారంభం



చేబ్రోలు: వడ్లమూడి విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల, గుంటూరు పట్టణం పెద్దపలకలూరులోని విజ్ఞాన్ నిరుల ఇంజినీరింగ్ కళాశాలల్లో శనివారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించారు. మొదటి రెండు వారాల పాటు నిర్వహించే ఇండక్షన్ ప్రోగ్రాం బ్రోచర్‌ను విడుదల చేసారు. విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఉత్తమ ర్యాంకులు సాధించిన అత్యధిక మంది విద్యార్థులు తమ కళాశాలల్లో చేరటం ఆనందంగా ఉందన్నారు. ఎన్‌సీసీ బెటాలియన్ విద్యార్థులకు బీ, సీ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. లారా, నిరుల కళాశాల ప్రిన్సిపల్స్ కె.ఫణీంద్రకుమార్, పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరులలో..

గుంటూరు రూరల్: ప్రతి విద్యార్థి లక్ష్య సాధన దిశగా కృషిచేసి ఉజ్వల భవిష్యత్తును పొందాలని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. శనివారం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సర తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ నిరుల బాలికలను శక్తివంతమైన యువతగా, మేధోవంతులైన యువ ఇంజనీర్లుగా తీర్చి దిద్దుతూ, వారి శారీరక, మానసిక వికాసానికి అనువైన వాతావరణంలో కళాశాల నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పి రాధిక మాట్లాడుతూ తమ కళాశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది విద్యార్థినులను తమ కన్న బిడ్డల వలె భావిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంటారన్నారు. అనంతరం వివిధ విభాగాధిపతులు తమ విభాగపు విశిష్టత ను వివరించారు.

నిత్య కల్యాణం ప్రారంభం

పెదకాకాని: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో నిత్య కళ్యాణం ప్రవేశపెట్టినట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పాలకవర్గం చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. పెదకాకాని శివాలయంలో శనివారం నుంచి నూతనంగా భక్తుల సౌకర్యార్థం నిత్య కళ్యాణం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి ప్రాకార మండపంలో నిత్య కళ్యాణం జరుగుతుందన్నారు. శనివారం ప్రాకార మండపంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి కళ్యాణ ఉత్సవమూర్తులకు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకులు పొత్తూరి లక్ష్మీనారాయణవరప్రసాద్ పర్యవేక్షణలో వేదపండితులు, అర్చకులు కళ్యాణం జరిపించారు.

వైఎస్సార్ సీపీ జొన్నలగడ్డ అధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి

గుంటూరు రూరల్: మండలంలోని జొన్నలగడ్డ గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడుగా వంగా రాజశేఖర్‌రెడ్డిని నియమిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఉత్తర్వులు జారీ చేశారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజల అభీష్టం మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నియమించటం జరిగిందని ఎంపీపీ పులగం దివ్య శ్రీనివాసరెడ్డి తెలిపారు.

'చలపతి ఫార్మసీ' ప్రిన్సిపల్‌కు ప్రత్యేక ప్రశంసా పురస్కారం



గుంటూరు రూరల్: ఫార్మసీ వృత్తిలో అత్యుత్తమ సేవలందించినందుకు అసోసియేషన్ అఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ అఫ్ ఇండియా (ఎ.పి.టి.ఐ) గుంటూరు, చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాదెండ్ల రామారావుకి ప్రత్యేక ప్రశంస పురస్కారాన్ని బహూకరించిందని చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు తెలిపారు. శనివారం లాం నందున్న కళాశాలలో ఆయన మాట్లాడుతూ ఫార్మసీ విద్యలో గత 32 సంవత్సరాలుగా ఆయన అందించిన సేవలకు ఈ పురస్కారం లభించిందన్నారు. 200కు పైగా పరిశోధన పత్రాలను, 7 పుస్తకాలను రచించి పేటెంట్ పొందారన్నారు. ఈ అవార్డును ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో పీఎస్ఐటీ విశ్వ విద్యాలయంలో జరిగిన ఏపీటీఐసీఓఎన్ -2023 జాతీయ సదస్సులో పీసీఐ అధ్యక్షుడు డాక్టర్ మోంటుకుమార్ తదితరుల చేతుల మీదుగా అందుకోవటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు పురస్కారం అందుకున్న డాక్టర్ నాదెండ్ల రామారావును అభినందించారు.

నిను మరువం రాజన్నా..

- గ్రామ గ్రామాన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు
- భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు



ప్రత్తిపాడు: రాజన్న నామస్మరణలో గ్రామాలు మార్మోగిపోయాయి. మా గుండెల్లో ఇంకా నువ్వు సజీవంగానే కొలువై ఉన్నావంటూ ఘనంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.

శాలివాహన యూత్ ఆధ్వర్యంలో..

ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలోని పటమట బజారులో సగర చక్రవర్తి, శాలివాహన యూత్, గ్రామ అభివృద్ధి కమిటీ మెంబరు గంగిరెడ్డి పరమారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ వేలూరి లక్ష్మారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ బాపతు వెంకటరమణ, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కమ్మా శివప్రసాద్, పెద్దబ్బాయ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు మండలంలో..

మండల కేంద్రం వట్టిచెరుకూరులోని మెయిన్ సెంటర్ లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నాదెండ్ల రామచంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పార్టీ నాయకులు నాదెండ్ల అప్పారావు, ఆచంట రమేష్ పాల్గొన్నారు.

పుల్లడిగుంటలో అన్నదానం..

వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ షేక్ పర్వీన్ సుల్తానా, ముస్లిం మైనారిటీ సెల్ మండల కన్వీనర్ నూరుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గుంటూరు పర్చూరు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుర్నూతల సర్పంచ్ యర్రాకుల గోపాలకృష్ణ, గుంటూరురూరల్ మండల సచివాలయాల మండల కన్వీనర్ అశోక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

■ వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ముట్లూరు మెయిన్ రోడ్డులో పార్టీ శ్రేణులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గేరా సుబ్బారావు, అల్లం చిన్నా, వట్టికూటి సుబ్బారావు, ఎనుముల రాంబాబు, కన్నా రవితేజ, కోచ్చెర్ల మోయిజులు పాల్గొన్నారు.

జన హృదయ నేతకు ఘన నివాళులు

పెదనందిపాడు: జనహృదయ నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మదమంచి వాసు అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

అబ్బినేనిగుంటపాలెం గ్రామంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మదమంచి వాసు పాల్గొన్నారు. వైఎస్సార్ లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఆయన మన మధ్య లేకపోయినప్పటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తండ్రి ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఎంపీటీసీ సయింపు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గొరిజవోలుగుంటపాలెం గ్రామంలో సర్పంచ్ వజ్రాల కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్అర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్ అప్పమ్మ, మాజీ సర్పంచ్ ఆవుల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు గ్రామంలో సర్పంచ్ ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు ఎంపీటీసీ కల్లూరి నాగేశ్వరరావు(నాగు), పార్టీ నాయకులు పాల్గొన్నారు. కొప్పర్రు గ్రామంలో సర్పంచ్ సాతులూరి సురేష్, ఉప సర్పంచ్ యేలూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.

మహానేతకు ఘన నివాళి

పొన్నూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ర్యాలీ నిర్వహించి ఐలాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నిడుబ్రోలు వైద్యశాల, అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. వెల్లలూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జున రావు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.వైస్ ఎంపీపీ, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

గుంటూరు రూరల్: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మచిలీపట్నం పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ తెలిపారు. శనివారం నగరంలోని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కార్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్‌ను అందించిన ఘన వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని అన్నారు. గోరంట్ల గ్రామంలోని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యుడు కోనూరి సతీష్‌శర్మా, జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, యార్డు డైరెక్టర్‌లు ఇంద్ర, డొక్కు కాటంరాజు యాదవ్, ముత్యాల నాగరాజు, ఆర్ అండ్‌బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, డివిజన్ కన్వీనర్ జల్లేపల్లి వేణుబాబు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మోదుగుల వేణుగోపాలరెడ్డి 48వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. పెదపలకలూరు గ్రామంలో 40వ డివిజన్ కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వెంగళాయపాలెం గ్రామంలో మేకతోటి దయాసాగర్ మహిళలకు చీరల పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, మిర్చియార్డు డైరెక్టర్ ఇంద్ర పాల్గొన్నారు.



పుల్లడిగుంటలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ పర్వీన్ సుల్తానా నివాళి

మహా నేతకు ఘన నివాళి

కాకుమాను: జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. మండల కేంద్రం కాకుమానులో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు వైఎస్సార్ భౌతికంగా లేకున్నా.. కోట్ల మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఎప్పటికీ బతికే ఉంటారని ఆమె తెలిపారు. ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను వైఎస్సార్ ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు వింతా రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ పి.శివకుమారి, మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, తియ్యగూర వెంకటరెడ్డి, కాకుమాను ఎంపీటీసీ కానుగుల పరమేశ్వరరావు, తెలగాయపాలెం సర్పంచ్ చింతల రాహేలమ్మ, ఎస్సీ సెల్ నాయకులు గేరా పున్నారావు, మెరిగల రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

పెదకాకాని : రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి పురస్కరించుకుని వెనిగండ్ల సుందరయ్య కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలోని వెనిగండ్ల, నంబూరు, అగతవరప్పాడు, కొప్పురావూరు, పెదకాకాని, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి, గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. సర్పంచి వేల్పుల శ్రావణి, మాజీ సర్పంచులు కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, బుల్లా ఆశీర్వాదం, మండల కన్వీనర్ చాగంటి మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్సార్

గుంటూరు రూరల్: పేదల పాలిట పెన్నిది, రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు అన్నారు. లాలుపురం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు.

ప్రజానాయకుడు వైఎస్సార్



ప్రత్తిపాడు: పేదవాడి గుండెచప్పుడు తెలిసిన ప్రజానాయకుడు వైఎస్ఆర్ అని మచిలీపట్నం పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో శనివారం రాత్రి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మేకతోటి దయాసాగర్ ఇందిరాగాంధీ బొమ్మ సెంటరులోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి, శాలివాహన, రజక, చిన్న పల్లెల్లోని విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు లిడ్ క్యాప్ డైరెక్టర్ బండారు సాయి, ఎంపీపీ దాసరి అన్నమ్మ, వైస్ ఎంపీపీ అఫ్రినాసుల్తానా, సచివాలయాల మండల కన్వీనర్ వేలూరి లక్ష్మారెడ్డి, వెంకటరమణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటరమణ, సొసైటీ ప్రెసిడెంట్ పరమేశ్వరరెడ్డి గుజ్జుల శివారెడ్డి, మురళి, పరమారెడ్డి, కవిత, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, గురుగూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము



అబ్బినేనిగుంటపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి మదమంచి వాసు నివాళి



మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ గుల్జార్ బేగం



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించి దయాసాగర్, ఎంపీపీ అన్నమ్మ



వేజండ్ల దళితవాడలో వైఎస్సార్ వర్ధంతి సభలో కాసు ఈశ్వరరెడ్డి, కుర్రా పాములు, వెంకటరెడ్డి

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య
- నంబూరులో గడప గడపకు మన ప్రభుత్వం



నంబూరులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

నంబూరు(పెదకాకాని): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. నంబూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారంతో ముగిసింది. స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలు పొందిన ప్రయోజనాలకు సంబంధించిన కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంబూరు బీసీ కాలనీ, అంబేడ్కర్ నగర్ ప్రాంతాలలో ప్రజలు కాలువలు, రోడ్లు వంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదకాకాని మండలంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, ఈఓపీఆర్డీ రామాంజనేయులు, గ్రామ సర్పంచి నంబూరు జ్యోతి, జేసీఎస్ కన్వీనర్ చాగంటి మురళీమోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు ఎంఎస్ఎంఈ భీమవరపు విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ భీమవరపు కోటిరెడ్డి, మందాళ కిరణ్ సయ్యద్ సుబాని, డాక్టర్ రాజ్యలక్ష్మి, జొన్నల అవినాష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పలువురు అధికారులు, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలలో సంపూర్ణ పోషక విలువలు

సీడీపీవో వి. సుజాతదేవి



పిల్లల బరువును పరిశీలిస్తున్న సీడీపీవో సుజాతాదేవి, అడిషనల్ సీడీపీవో విజయనిర్మల

ప్రత్తిపాడు: తల్లిపాలలో సంపూర్ణ పోషక విలువలు ఉంటాయని సీడీపీవో వి. సుజాత దేవి అన్నారు. పోషకాహార మాసోత్సవాలలో భాగంగా శనివారం ప్రత్తిపాడు సెక్టార్ రామానగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతల గృహాలను సందర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీడీపీవో సుజాతదేవి బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు శిశువుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. అడిషనల్ సీడీపీవో సీహెచ్. విజయనిర్మల మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం ఇస్తున్న పోషకాహార కిట్లులోని పదార్థాలన్నీ తినడంతో పాటు, ప్రతిరోజు ఆహారం లో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో చెప్పారు. అంగన్వాడీ టీచర్ టి. జ్యోతిరాణి, హెల్పర్ కరిమూన్ పాల్గొన్నారు.

పెద గొట్టిపాడు సెక్టారులో..

పెదగొట్టిపాడు సెక్టారు పరిధిలోని తిక్కిరెడ్డివారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను సూపర్ వైజర్ వి. అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్రంలోని చిన్నారుల బరువు, ఎత్తులను పరిశీలించారు. తల్లిదండ్రులు పిల్లలకు అన్ని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పిల్లలకు ఎత్తు, బరువులు చూడటం జరుగుతుందని చెప్పారు. మహిళా కార్యదర్శి మధు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, శ్రీదేవి పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన మురళీకృష్ణ

పొన్నూరు: సంక్షేమాన్ని, ఆరోగ్యశ్రీని, విద్య, ఆరోగ్యాన్ని సామాన్యునికి ముంగిటిలోకి తీసుకువచ్చిన ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ప్రజా నాయకుడు దివంగత మహానేత డాక్టర్. వైఎస్ రాజశేఖరరెడ్డి అని బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీ కృష్ణ కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దండమూడి గ్రామ సెంటర్లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పుష్పమాలలతో గౌరవించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెనుకబడిన వర్గాల నాయకుడు జ్యోతిరావ్ పూలే, ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి విగ్రహాలకి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నిలువెత్తు మంచితనానికి ప్రతిరూపంగా శ్రీనివాస్ రెడ్డి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు కోడింగ్‌పై దృష్టి సారించాలి

కిట్స్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు



అకడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సుబ్బారావు తదితరులు

ప్రత్తిపాడు: విద్యార్థులు కోడింగ్‌తో పాటు టెక్నాలజీపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు కిట్స్ కళాశాలలో శనివారం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, విద్యార్థి విభాగం 2022-2023 అకాడెమిక్ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, సిఎస్ఐ మహోత్సవం నిర్వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ సుబ్బారావు 2023-24 అకడమిక్ క్యాలెండర్, సిఎస్ఐ మ్యాగజైన్ 2022-23ను అకడమిక్ డైరెక్టర్ కె. హరిబాబు, కోడ్ తంత్ర సీఈఓ రమణ తెలిదేవారాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిట్స్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని, తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కోడింగ్ పోటీల్లో విజేతలలుగా నిలిచిన విద్యార్థులకు రూ 25 వేలు బహుమతి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. డాక్టర్ పసుపులేటి సాయి కిరణ్ ఎడ్జ్ కంప్యూటింగ్, ఇట్స్ అప్లికేషన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డేటా సైంటిస్ట్ పిల్లి సిద్దార్థ్, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్. రమేష్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. సునీత తదితరులు పాల్గొన్నారు.

'కళ్ళం' కళాశాల ప్రొఫెసర్‌కు స్వర్ణ పతకం



గుంటూరు రూరల్: ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు అందించటం తమ కళాశాల లక్ష్యమని కళ్ళం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పీఎల్ మాధవరావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 39వ స్నాతకోత్సవం సందర్భంగా ఉత్తమ రీసెర్చ్ పీహెచ్‌డీ డిగ్రీ వ్యాస గ్రంథం సమర్పించినందుకు స్వర్ణ పతకం లభించిందన్నారు. ఇటీవల ఏఎన్‌యూ వీసీ ఆచార్య రాజశేఖర్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. డాక్టర్ మాధవరావును కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి, రీసెర్చ్ డిగ్రీ సంచాలకుడు ఆచార్య వి.చంద్రశేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి అభినందించారు.

కష్టపడే తత్వం అలవర్చుకోవాలి



గుంటూరు రూరల్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని తద్వారా మంచి విజయం సాధించగలరని విప్రో సంస్థ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ప్రవీణ్‌కమత్‌కుంబ్లే తెలిపారు. శనివారం నగర శివారులోని లాం నందున్న చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బహుళ జాతి సంస్థల్లో ఉపాధికి నైపుణ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుంచి చదివే చదువులో అవసరానికి అనుగుణంగా చదవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వై సుజిత్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ అతిథులను ఘనంగా సన్మానించారు.

జాతీయ రహదారిపై లారీ బోల్తా



పెదకాకాని: జాతీయ రహదారిపై వెళ్తున్న సిమెంట్ లోడు లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట చోటు చేసుకుంది. గుంటూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళుతున్న సిమెంట్ లోడు లారీ మండలంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలోకి చేరుకునే సరికి అదుపు తప్పింది. జాతీయ రహదారిపై పై నుంచి పల్టీ కొట్టి సర్వీసు రోడ్డులో వచ్చి పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ స్వల్పగాయాలతో బయట పడ్డాడు. లారీ రెండు భాగాలుగా విడిపోయి సిమెంట్ కట్టలు బయట పడ్డాయి. ఘటనా స్థలానికి 108 వాహనం చేరుకుని, లారీ డ్రైవర్‌కు ప్రథమ చికిత్స అందించారు.